# దేవుడిచ్చిన వరం



## టి. వి. శంకరం

"ఈపూట కోడలు వంటచేస్తుందటండోయ్!" అని రామమ్మ శుభవార్త చెవినివేసేసరికి సీతప్పకు మబ్బులన్నీ విచ్చిపోయి, మళ్ళీ చాలా కాలానికి సూర్యదర్శనం అయినట్టయింది.

"అలాగా? చెప్పవేం? అయితేమరి అడిగేదేవిటీ? ఈపూట మనకి విందు భోజనమేనన్నమాట!" అన్నాడు సీతప్ప పరమానందంతో.

సీతప్ప ఆనందానికీ సీతారత్నం పాతస్థితికీ ఏవీ సంబంధంలేదు. తన కోడలికి వంటచెయ్యొస్తుందనికూడా సీతప్పకు తెలీదు. కాని ఆపిల్ల కిందటి



రోజు భోజనాలదగ్గిర చేసినచేష్టలు చూశాక, "అమ్మబాబోయ్! దీనికి నల భీమ పాకాలకి తక్షువ సయించేలా లేదే. అది చూడబోతే పచ్చిమిరపకాయలకు తొడిమెలుతీసేపాటి మాటసాయిమైనా చేసేలాక్కనబడదాయె. ఎలాగబ్బా?'' అని సీతప్ప మూడోకంటినాడికి తెలీకుండా అనుకున్నమాట నిజవే. ఈ కోడలుపిల్ల నాలుగంటే నాలుగే రోజులుండి వెళ్ళిపోయినా ఈనాల్రోజులూ వెళ్ళమార్చేదారి సీతప్పక్కనిపించలేదు. అంతా అంధకార బంధురం! అగమ్యగోచరం! అయోమయం! అలాటి సందర్భంలో ఈ శుభవార్త వినిపించింది. ఆనందంగాక మరేవిటి?

సీతప్ప తువాలు అందుకుని మీద వేసుకుంటూ, "అయితేమరి మార్కెట్టు వెళ్ళి వేగిరం కూరలూ గట్రా తెస్తాను. ఏవేం తెమ్మంటుందో కనుక్కో'', అన్నాడు.

రావమ్మనవ్వి, "నాతోబాటు ఇక మీకూ విశ్రాంతే. ఏవేంగావాలో అబ్బిగాడికి చెప్పనూ చెప్పింది, వాడు నన్నడిగి డబ్బులు తీసుకుని బజారువెళ్ళనూ వెళ్ళాడు! మీరు చెప్పులేసుకునేదాకా ఆగుతుందనుకున్నారాయేం'' అన్నది.

సీతప్ప ముసిముసినవ్వులు, నవ్వుతూ "చెప్పవేం?'' అంటూ తువాలు వొంకెన తగిలించేసి రామకోటి రాయటానికూర్చున్నాడు.

కాస్సేపటికల్లా వసారా మెట్లమీద అడుగుల చప్పుడయింది. అది ఒక్క మనిషి అడుగులచప్పుడు కాదనీ, ఇద్దరిదనీ సీతప్ప పసికట్టాడు. ఆయన అనుకున్నట్టే సత్యంవెంట శేషుకూడా లోపలికి వచ్చాడు.

"నువురా, శేషూ? బొత్తిగా నల్లపూసైపోయావేమిటీ? అంతా కులాసాయేగదా? మీ పిన్నికొడుకు కులాసాయేగదా— మీ మూర్తన్నయ్య! ఇంకో నౌకరీ ఏదైనా కుదిరిందా, లేక రికామీగానే ఉన్నావా?" అని సీతప్ప శేషును పరామర్శించాడు.

''లేదు, బాబాయ్. నేనింక ఉద్యోగం చెయ్యదలచలేదు. బొమ్మలు గీసుకుంటే గిట్టుబాటుగానేఉంది. సినిమాలవాళ్ళకి పోస్టర్లూ, పబ్లిసిటీ జాకెట్లూ అవీకూడా చేస్తున్నా. పని చాలా హెచ్చుగా ఉంది. క్షణం తీరటంలేదు. అందికే ఇటుకేసి తొంగిచూట్టంలేదు."

''ఒరేయ్, చూడూ! పంచేస్తే అలాగే చెయ్యాలి. వొంచిన నడువెత్తగూడదు! ఆ! కాని శ్రమించినందుకు ఫలించి ఓవంద గిట్టుబాటవుతోందా?"

''నెలకి నాలుగైదొందలు కళ్ళజూస్తున్నానులే...కోడల్ని తెచ్చారటగదా?''

శేషు అన్న మొదటిమాట, ఉరుము ఆకాశంలో ప్రతిధ్వనించినట్టు సీతప్ప మనసులో అదేపనిగా ప్రతిధ్వనించిందేమో, శేషు అన్న రెండోముక్క ఆయనకు వినిపించేలేదు.

"నాలుగై దొందలే? వాట్టిది! కోతలు! లేత సొరకాయలు నరికేస్తున్నాడు వెధవ! ఎవడు కనుక్కో వచ్చాడని ధైర్యం! మహా మహా బియ్యేలే బంట్రోతుపని చెయ్యడానికొస్తున్నారు! పన్లులేక అలో లక్ష్మణా అని అల్లాడి పోతున్నారు. వీడేవిటి? నాలుగై దొందలు సంపాదించడమేవిటి?" అని సీతప్ప స్వగతం అనుకున్నాడు.

"లోపలికి రా రా, శేషూ. కోడలొచ్చింది. లలిత కులాసాగా ఉందా? మీ శకుంతలో?...పోన్లే, పాపం!" అని రావమ్మ అన్నది.

సీతారత్నం శేషును కుడికంటితోనూ, ఎడమకంటితోనూ రెండుసార్లుగా చూసి,

"నిన్ననే వచ్చా...ఆ! మావాళ్ళంతా కులాసాయే!" అని రెండుముక్కలు శేషుకు బదులుచెప్పి వంటింట్లోకి వెళ్ళిపోయింది.

"బాబాయికి ఆఫీసులేదా? నువ్వింకా వంటప్రయత్నంలో లేవేం, పిన్నీ?" అని శేషు రావమ్మను అడిగాడు.

సీతప్ప భార్యను మాట్లాడనివ్వక, "దానికో గమ్మత్తు జరిగిందిలేరా! మీ పిన్నివంట నాకు దివ్యంగా ఉంటుందీ! మన సత్యానికి—అడగే అక్కర్లేదూ! నీక్కూడా దానివంట ఇష్టవేనూ! అవునా? మా కోడలికి ఏ కారణంచేతో నచ్చిందిగాదు. నిన్న ముద్దెత్తిందిగాదు—పస్తుండిపోయిందనుకో! ఎలాగరా




ఒకహాల్లో నాటకం వేస్తున్నారు. చుట్టూ హాలుతలుపులు గట్టిగా మూసేసి ఉన్నాయి.

ఇంతలో ఒక అమ్మాయి టికెట్టు చూపించి, "తలుపు తియ్యండి." అంది.

"క్షమించండి. ఇంటర్వెల్ వరకు తలుపు తియ్యమండి."

"నేనెవరినీ డిస్టర్బ్ చెయ్యకుండా వెనకనుంచుని చూస్తానండి." అని ఎన్నోసార్లు ప్రాధేయపడి అడిగింది!

"అసలుసంగతి చెబుతా వినండి. ఇప్పుడు కానీ తలుపు తీస్తే, జనం అంతా బయటికి వచ్చేస్తారు."

---

శ్రీరామచంద్రమూర్తి అని నేనూ అదీ ఎంతో ఇదైపోయాం. మా కోడలు ఇవాళ లేస్తూనే ఏవందో తెలుసా?

'అత్తయ్యా మీవంట నేం జూశాగదా. కొంచెం నా వంటగూడా మీరూ, మావగారూ చూద్దురుగాని. కాకపోయినా అస్తమానూ మీరే పంజెయ్యడం మాత్రం ఏంబావుంటుందీ? ఇప్పుడు నేగూడా ఆడదక్షత ఉంటినిగదా! ఓపలేందాన్నయినప్పటికీ ఆపాటి పొయిమీదికి గిన్నె ఎత్తి దించలేనంత దుస్థితి కాదుగదా' అవటాందిరోయ్! ఈ కాలప్పిల్లల్ని ఉత్తినే ఆడిపోసుకుంటాంగాని వాళ్ళ మనస్సు కనిపెట్టావట్టాయినా — వెన్న! వెన్నేఅనుకో!'' అని సోది ప్రారంభించాడు.

సత్యం తెచ్చిన కూరలు సర్దుతున్న కోడలికి వినిపించ గలందులకు సీతప్ప ఈ మాటలు గొంతెత్తి మరీ అన్నాడు. కోడలి మెహర్బానీకోసం సీతప్ప పడే పాట్లు అర్థంచేసుకుని శేష చిరునవ్వు నవ్వి, ''తిరపతి వెళుతున్నారటగా? సత్యం చెప్పాడు," అన్నాడు.

"మొక్కుందిలే!" అన్నాడు సీతప్ప. ఆ మొక్కునైనా శేషలాంటి నాస్తికుడికి తెలియడం మంచిదిగాదని ఆయనకు తోచింది.

"అవునుట. సత్యం చెప్పాడు,'' అన్నాడు శేష మళ్లీ.

సత్యం సత్తెకాలమ్మనిషి. వాడికి తెల్లనవన్నీ నీళ్ళు, నల్లనవన్నీ పాలూ! — కాదు కాదూ, అటుంచిటు! అయినా సత్యాన్ని తాను సమర్థించి తీరాలి. తప్పదు.

"వాడన్నది నిజమేనూ! ఓ యింటివాడయ్యాక ఎలాటివాడికైనా పిల్లలమీద మనసుపోక తప్పదు. ఏమంటావ్? హిరణ్యకశిపుడు చూడూ! కావడానికి రాక్షసుడేనూ. అయి ఉండిన్నీ ఆ ప్రహ్లాదుడిపైన వాడికెంతప్రేమ! ఎంతయిది! నువ్వన్నావా? సత్యంకన్న నీకేముందు పెళ్ళయిందికూడానా? ఓ పిల్లాపీచు లేకపోతే నీమనస్సెలా వేధపడుతుందో చూడూ! అయ్యో, ఒక చిన్నవాడు ఇంటో పాకురుతుంటే చూసే భాగ్యం లేక పోయెనే అని మనస్సు ఆరాటపడుతుందంటావా?'' అన్నాడు సీతప్ప.

''మాదారి వేరులే! మా కిప్పుడప్పుడే పిల్లల్ని కనాలనిలేదు. పిల్లలు పుట్టకుండా ఏదో జాగ్రత్త పడుతున్నాం," అన్నాడు శేష.

''ఈ కబుర్లు నాదగ్గర చెప్పకురోయ్! ఆ శ్రీరామచంద్రమూర్తి కటాక్షించి పిల్లల్నిస్తే నువ్వాపగలవా? వాడివ్వదలచకపోతే పిల్లల్ని కనడం నీ తరమా?''

"కనడం మాటేవోగాని, కనకుండా ఉండడం చాలావరకీనాడు మన చేతుల్లోనే ఉంది.''

"పొరబాటు! అపచారం! అంచేతను సత్యం వెంకటేశ్వరస్వామికి మొక్కు—

న్నాడు—భార్య గర్భిణీగావుంటే కొండకు వస్తానవటాని!"

శేషు ఆశ్చర్యంతో, "అదా సంగతి? నాతో వాడీమాట చెప్పలేదు సుమా!" అన్నాడు.

తననోటి మీదుగానే రహస్యం వెల్లడై పోయినందుకు సీతప్ప చాలా నొచ్చు కున్నాడు. ఆయన మాట మారుస్తూ, "వెంకటేశ్వరస్వామి మహా దాఖలాగల దేవుడు. సందేహం లేదు. నువ్వేది కోరుకో, చేసేస్తాడు. కొండమీది కోతి కావాలను, పట్టుకుపో అవటాంటాడు. కాని చాలా స్ట్రిక్ట్! బాకీలు నయాపై సల్తోసహా వసూల్జేస్తాడు. ఆడితప్ప డానికి వీల్లేదు. సహించడంతే!" అన్నాడు మొహం రాయిలా చేసేసి.

"వెనక తలనొప్పి తెప్పించేవాట్ట. దాంతో భక్తులు తారెత్తేవారు. ఇప్పుడీ తలనొప్పిమందులు కొల్లలుగా వచ్చి పడ్డాయిగాదూ? ఆటెక్నిక్ మానేశాడు. ఇప్పుడేం జేస్తున్నాడో తెలీదు," అన్నాడు శేషు.

ఈ ధోరణి సీతప్పకు నచ్చలేదు.

"వెంకటేశ్వరస్వామి తల్చుకుంటే యేం చెయ్యలేడ్రా, వెర్రివాడా?" అన్నా డాయన.

"కిందణ్ణెల తిరపతెళ్లాం—" అని శేషు ఆరంభించాడు.

"ఇకనేం? నీక్కూడా దేవుడంటే గురేనన్నమాట!" అన్నాడు సీతప్ప తెల్లారిలేచి ఇది రెండోసారి సూర్య దర్శనం అయినట్టనడం.

"నేను స్కెచెస్ వేసుకోవడాని కెళ్లాను. మూర్తన్నయ్య ఫొటోలుతీశాడు. చెప్పొచ్చిందేమంటే, ఎగిరినవాళ్ళు మొక్కండి మాతోబాటే కొండెక్కి, మాతోబాటే దిగొచ్చారు. వాళ్లు చెప్పారు. తిరపద్దేవుడి కళ్లెదటే బహిరంగంగా దోపిడీ జరిగి పోతోందిట. అయిదు కొబ్బరికాయలని వాళ్ళు దేవుడికిస్తే రెండుకొట్టి మూడు వెనకపెట్టేశాట్ట అర్చకుడు. కర్పూరం కొంటే ఒకొంతు వెలిగించి మిగతాది వెనక పెట్టేశాట్ట! అదంతామళ్ళీ అంగడి కెళ్ళిపోయి అమ్ముడవుతుందిట. అక్కడి వాళ్ళు దేవుణ్ణి వాట్టిబడుద్ధాయి కిందైనా జమకట్టి వుండాలి—లేదా దేవుడు వాళ్ళ పక్షమైనా అయి ఉండాలి!" అన్నాడు శేషు.

'శ్రీహరీ! శ్రీరామచంద్రమూర్తీ! తెల్లారిలేచి ఎలాటిమాటలు వినవల సొచ్చింది?' అనుకున్నాడు సీతప్ప.

"ఒరే, అబ్బీ! అలా చెప్పుడు మాటలువిని దైవదూషణ కూడదు! పెద్దవాణ్ణి చెబుతున్నా. నువ్వా, పైకి రావలసినవాడవు!" అన్నాడు సీతప్ప.

"బాబాయ్, నేను కోల్డ్‌వార్‌లో న్యూట్ర లిస్టును. స్వతహాగా నాకు తిరపద్దేవుడు గురించిగాని, తీర్థాల దేవుణ్ణి గురించిగాని ఒక అభిప్రాయమంటూ లేదు. నాతో ఈ

విషయం చెప్పినవాడు ప్రోగాడ్—దేవుళ్లో నమ్మకంవుండి మొక్కు చెల్లించడానికి వచ్చినవాడు. అతనన్నదే నీకు చెప్పాను.'' అన్నాడు శేషు...

శేషులేచి, ''వస్తాను. బోలెడంతపని నాకోసం కాచుక్కూచుంది." అని వెళ్ళి పోయిందాకా సీతప్ప సుఖంగా గాలి పీల్చలేదు.

* * *

''ఏమేవ్ ! తొమ్మిదై పోయింది ! వేగిరం, వేగిరం !'' అంటూ సీతప్ప రామకోటి కళ్ళకద్దుకుని గాభరాగా లేచాడు.

''గంగాస్నాన మహం కరిష్యే.'' అని సీతప్ప మొదటి బొల్చనీరు నెత్తిన పోసుకున్నాడో లేదో రావమ్మ పిల్లిలాగా మునివేళ్ళమీద నడుచుకుంటూ ఆయన దగ్గిరకొచ్చి, రహస్యంగా, ''ఇంకే వుందీ ? అంతా అయిపోయింది !" అన్నది.

"నువు తొందరపడకు ! మరేం కంగార్లేదు ! ఏం జరిగిందేవిటి ?'' అన్నాడు సీతప్ప, చలికిగాబోలు కొంచెంగా వణుకుతూ.

"ఇంకేం జరగాలి ! మడీమన్నా లేకుండా వంటజెయ్యడమలా వుంచి కూరలోనూ, పప్పులుసులోనూ ఉల్లిగడ్డలు వేశింది కోడలు ! పచ్చడి కూడా ఉల్లిపచ్చడేనూ.''

"ఇంటో ఉల్లిగడ్డనేది లేదే !"

''అబ్బని తెమ్మనుంటుందీ ! వాడు వీశెడు తెచ్చుంటాడూ ! వంటిల్లంతా ఉల్లి తొక్కలమయం. బొత్తిగా ఇంత కిరస్తానీఐతే యెలాగండీ ?" అన్నది రావమ్మ.

ఈ దుర్వార్తను ఎలా ఎదుర్కోవాలో సీతప్ప క్షణంలో ఆలోచించాడు.

"నీకు తెలీదే, పిచ్చిదానా ! కడుపుతోన్న వాళ్ళకు రకరకాల కోరికలుంటాయి. బెడ్డలుతినేస్తారు, సున్నంబెత్తికలు తినేస్తారు, నావు తింటారు తెలుసా. మా పున్నమ్మత్తయ్యకి వేవిళ్ళొస్తే కాగితాలు తినేసేదిట. దీనికి ఉల్లిగడ్డలుతినాలనిపించిందో యేవిటోనూ తిన్నీ; నువ్వడ్డకు ! తినేనీ ! అంతే !''

''నేనొద్దన్నానేవిటి ? మీరుమాత్రం పస్తే ! నేనేదో పొచ్చింతకాయ తొక్కు వేసుకు తినేస్తా. నాదేవుంది ?'' అన్నది రావమ్మ.

"నేనూ అంతే అనుకో !...చూడూ, వంటయితే వాణ్ణీ, దాన్నీ తినేమను. ఆ తరవాత మనపాట్లు మనం పడదాం !" అన్నాడు సీతప్ప.

''మరి మీ జపం ?"

''అంతా ఇక్కడే కానిచ్చేస్తున్నాను. లేకపోతే ఆఫీసుకు వేళమించిపోదూ?... ఓం భూర్భువస్సువహ, ఓం తత్స వితుర్వ రేణ్యం...''

జపంతో ముడిపడ్డంచేత సీతప్పగారి స్నానం అనుకున్నంత త్వరగా తెవల్లేదు.

ఆయన సూర్యుడికేసి ఏవో దణ్ణాలు పెడు తూండగా రావమ్మ పిల్లిలాగా మళ్ళీవచ్చి, "అవునుగాని ఈ కబురు విన్నారా?" అన్నది.

"ఏవిటేవిటి?" అన్నాడు సీతప్ప ఆదుర్దాగా.

"పెద్దచిక్కే వచ్చింది లెండి ఈ మారు," అన్నది రావమ్మ ఎంతో ఆత్మ సంతృప్తితో.

"నిజంగానా? ఏవిటది?"

"ఈ ధర్మసందేహంనుంచి బయట పడెయ్యడం మీ వల్లేకావాలి."

"అలాగేనూ! దానికేం భాగ్యం. అసలు సంగతేవిటో చెప్పావుగావు."

"అబ్బి మొక్కున్నాట్ట?"

సీతప్ప ఆత్రవంతా నీరుగారిపోయింది. "సరిపోయింది. అదంతా పాతకథేకదూ?" అన్నాడాయన.

"మీరు పెరటితోవ నున్నారు. మీ రనుకునేది పాతమొక్కు. ఇది కొత్త మొక్కు. నిన్న రాత్రే మొక్కున్నాట్ట."

"ఏవని?"

"అసలు సంగతేవిటంటే, కోడలు ససేమిరా తిరపతికొండకి రానని వాడితో ఖచ్చితంగా చెప్పేసిందిట. దాని మనసు మారితే కొండకొస్తానని ఇంకోమొక్కు మొక్కాడట మనబ్బి!"

కఠినమైన లెక్కను పరీక్ష విద్యార్థి చూసినట్టుగా సీతప్ప రావమ్మ మొహంకేసి




"ఏమండీ ఆచారిగారూ, సుబ్బన్నకి ఎట్లా ఉంది?"

"ఆ, ఎట్లాఉంటేయేంలే. అటయినా ఇటయినా ఒహటేగా."

"అదెలా?"

"అదృష్టముండీ, బతికితే నాకు ఫీజు వస్తుంది, కర్మంజాలక హరీ అంటే తద్దినాలు పెట్టేది మా నాయనేగదా!"

---

చూశాడు. చిట్టచివరకు తల ఆడించి, "అవును," అన్నాడు.

"అవునా?" అన్నది రావమ్మ తెల్లబోయి.

"నిరభ్యంతరంగానూ!" అన్నాడు సీతప్ప సాహసంతో.

"ఏవిటి మీరంటూంట?" అన్నది రావమ్మ వేదన భరించలేక.

"దానికిటుకు నే న్నీకు అరిటిపండొ

లిచిపెట్టినట్టు చెబుతానుండు. తిరపతి వెంకట్రామచంద్రమూర్తికి నువ్వెన్ని మొక్కులైనా మొక్కోగాక, అన్నీ ఒక్కసారే చెల్లించెయ్యొచ్చు. తప్పు లేదు. ఆ విషయంలో యేడుకొండల వాడు చాలా లిబరల్. ఎందుకూ? మా తాతమొక్కినమొక్కు నా చిన్నతనంలో తీర్చారుగాదూ? అంచేత అబ్బ, ఎన్ని మొక్కులు మొక్కినా భయంలేదు. నువ్వేమీ కంగారుపడిపోకు," అన్నాడు సీతప్ప.

రావమ్మ మొహం వికసించింది.

"హమ్మయ్య. నాకు తెలుసు మీరీ చిక్కు ఇట్టే విడగొట్టేగలరని!''

''మరొకటికూడా ఆలోచించావో లేదో–మన భక్తి పరీక్షించేందుకే ఆ వేంకటేశ్వరస్వామివారు దాంచేత కొండెక్కనుగా కెక్కనటానిపిస్తూం డొచ్చు. మనవాడు ఈ రెండోమొక్కుతో తనభక్తి స్వామివారికి మరింత ఘట్టిగా రుజువుచేసుకున్నాడేతప్ప విడిచి మరోటి కాదు.......అ(హ! ఓ వేళ దానికే కొండెక్క రాదూ అనిపించిందనుకో. దానిమనసు మార్చడానికి దేవుడికి దణ్ణ పెట్టుకోవడం మంచిపనేగదూ? ఏమం టావు?''

"నాకంతా అర్థమై పోయిందన్నాగా!" అన్నది రావమ్మ.

* * *

సీతప్ప సాయంకాలం ఆఫీసునుంచి ఇల్లుచేరుకునేసరికి దీపాలు వెలిగించే శారు. ''వేగిరం, వేగిరం," అని తనను తానే తొందరచేసుకుంటూ ఆయన బట్టలు మార్చేసుకుని, చేతులూ, కాళ్ళూ మొహమూ కడుక్కొని, లోటాడునీళ్ళు తాగి రామకోటి రాయడానికి కూచుం టూనే అంతలో కొయ్యబారిపోయాడు.

రామకోటి కాగితాలబొత్తి ఉండవల సినతీరుగా లేదు. ఎవరో దాన్ని ఏవిటో చేశారు. కాగితాలు పైవి కిందికీ, కిందివి పైకీ పెట్టారో, ఏదో అయింది. పైనున్న కాగితం తాను పొద్దుటరాసింది మట్టుకు కాదు.

''ఇదుగో, ఏమేవ్?'' అని సీతప్ప కేకపెట్టాడు.

"వొచ్చె, వొచ్చె!'' అంటూ రావమ్మ వచ్చి, ''పిల్చారా?'' అని అడిగింది.

''అవును. రామకోటిగాని సద్దలేదు గద?''

''నేనా? లేదే!''

"వాడేవన్నా–వాడేడీ?''

''అయ్యో, నాతెలివితెల్లారా? చెప్పడం మరిచిపోయినా? వాళ్ళిద్దరూకలిసి సినిమా కెళ్ళారు. అదేదో ఇంగిలీషు సినిమా అట!''

"వెళ్ళనీ. ఇప్పుడుకాకపోతే మరె ప్పుడు సుఖపడతారు? మరేం లేదుగాని– ఈ కాగితాలు కాస్త తారుమారయాయి. అంతకంటె మరేవీలేదు.''

సీతప్ప పైకి అలా అన్నాడేగానీ లోపల ఏదో అనుమానం – ఏదో ఆందోళన – ఏదో భయంలాటిది – పీకుతూనే ఉంది. ఆయనకు రామకోటి విడికాయితాలమీద రాసి బొత్తిలో చేరుస్తూండడం అలవాటు. రోజుకు రెండుకాగితాలు ఆఫీసునుంచి తెచ్చుకుంటే పని గడిచిపోయేదానికి బౌండు పుస్తకాలు కొనడం దండుగుమారిపని.

పైనున్న కాగితంచూస్తే నాలుగైదు రోజుల్నాటిదిలాగుంది. ముప్పావు భాగం ఖాళీఉండిన కాయితం ఏమయిందో తెలియదు. బొత్తెంతావెదికినా అది కనిపించనేలేదు. కాగితం గాలికి కొట్టుకుపోయుండడం అసాధ్యం. ఎవరూ తన రామకోటిని ముట్టరు – అది ఎన్నడూ జరిగినదికాదు. వెనకెప్పుడో చెదలు పట్టాయిగాని మనుషులు దానిజోలికి రాలేదు. ఇంతకీ మరేంలేదుగాని, రేపు కొత్తకాయితాలు తెచ్చిందాకా రామకోటి రాయడానికిలేదు. ఏమయితే అవుతుంది! అంతా వాడి దయ.

"ఇదుగో, నువ్వు వేగిరం మడిగట్టుకుని పోయిరా జేసి, వాళ్ళొచ్చేలోపుని ఇంత వండి వార్చకపోయావో ఇవాళకటికి లంఖణవేనూ! అంచేత మరి – తెలిసిందిగాదూ?'' అన్నాడు సీతప్ప.

ఆయనకీపూట రామకోటి రాసుకునే యోగంలేదుగనక ఏదన్నా సద్గ్రంథం చదువుకుందామనిపించింది. కాని ఇంటో అలాంటి పుస్తకం ఒక్కటీలేదు – ఏనాటిదో బృహత్స్తోత్రరత్నాకరం వుంది. సీతప్ప ఎన్నోపుస్తకాలు కొనాలనుకున్నాడు – యోగవాశిష్టవేవిటి, సీతారామాంజనేయ సంవాదవేవిటి. ఉపనిషత్సారవేవిటి, గీతారహస్యవేవిటి, ఎన్నో కొనవలసివున్నాయి. కాని కొండం పళ్ళేదంతే... అబ్బిగాడిదగ్గర పుస్తకాలుంటాయి. వాడి బావమరిది సయానా పబ్లిషరేనాయె. మంచిమంచి పుస్తకాలలా వేసేస్తూ ఉంటారు. వాడిగదిలో చూస్తే విలవైనపుస్తకాలు ఎన్నైనా దొరకవచ్చు.

అంచేత సీతప్ప తనకొడుకు పడకగదిలోకివెళ్ళి గాలించాడు. ఎక్కడా పుస్తకమన్నదిలేదు. కాని మంచంమీద దిండు కిందినుంచి ఏవో పత్రికలు తొంగిచూస్తున్నాయి. సీతప్ప పరధ్యానంగా వాటిని పైకి తీశాడు. ఏవో ఇంగ్లీషు పత్రికలు. అందులో దేవుడూ, భక్తీ ఉండడానికి వీల్లేదుగాని ఆరోగ్యసంబంధమైన పత్రికలాక్కనబడింది పత్రిక పేరుచూస్తే.

సీతప్ప పత్రిక తెరిచి చూశాడు. లోపలఅన్నీ దిసిమొలబొమ్మలు! ఆడాళ్ళవి! సత్యం ఇలాటి పత్రికల్నా పక్కలోపెట్టుకు చదువుతాడు? నమ్మశక్యంగానివిషయం. ఎక్కడన్నా ఓ దేవుడి బొమ్ముండకపోతుందా అనుకున్నవాడులాగా సీతప్ప పేజీలన్నీతిప్పి ప్రతి

నగ్నచిత్రాలన్నీ పరిశీలనగా చూశాడు. అన్నీ చూశాక ఆయనకి ఒక్కటే అని పించింది ? నువ్వెంతలేదనుగాక ఆ దొర సాన్ల శరీరాలున్నట్టు మన ఆడాళ్ళ శరీరా లుండవు; వాటి పొంకవే వేరు!...

"ఏమండోయ్! ఒక్కసారిలారండీ!" అన్న ఆర్తనాదం వంటింట్లోంచి వచ్చింది. సీతప్ప పత్రికను జారవిడిచి వంటింటికేసి పరిగెత్తాడు. "ఏం జరిగింది ? ఏం జరి గిందేమిటి?" అంటూ.

"ఇంకేం జరగాలండీ ? మీరు సంపా యించుకున్న పుణ్యమంతా బుగ్గయి పోయింది! రౌరవాది నరకాలే మీకు మిగిలాయి,'' అన్నది రావమ్మ.

అవును, ఆ దొరసాన్ల బొమ్మలు చూడ కుండా ఉండవలిసింది. కాని అవిచూసి నట్టు దీనికెలా తెలిసింది చెప్మా. అను కున్నాడు సీతప్ప. ఆయన పైకి"నువ్వేమీ కంగారుపడకు. మరేం భయంలేదు. ఏం జరిగిందో చెప్పు. మిగతాది నేచూస్తా," అన్నాడు.

"ఇంకేం జరగాలీ? ఇవిగో రామకోటి కాయితాలు." అన్నది రావమ్మ.

"దొరికాయా! హమ్మయ్యా! దొరుకు తాయని నాకు ముందే తెలుసు. చోరులు కోరని నిధి అన్నాడు కవి! ఏమిటను కున్నా వేమిటోను ! అన్నాడు సీతప్ప.

"నా బొంద!... మీ కోడలు వాటితో నెయ్యి కరగబెట్టేసింది. నాలుగ్గంటలకు టిఫినేదో తెచ్చుకుతిన్నారు. అందులోకి నెయ్యి కావాలిసొచ్చిందిగాబోలు. మీ రామకోటి కాయితాలతో నెయ్యి కరగ బెట్టేసింది. కాలని తుంపులు చూడండి," అన్నది రావమ్మ.

"హయ్యో! హయ్యో! రామకోటితో నెయ్యి కరిగించడవేమిటే ? ఎక్కడేనా కద్దా ? యెంతపాపం! కళ్ళుపోతాయిగాని మరోటా?"

"అదే నే నంటూంట !"

"దేనికన్నా విరుగుడుందిగాని దీనికి విరుగుడులేదు ! శ్రీరామచంద్రమూర్తీ, ఈ నేరాన్నెలా క్షమిస్తావో !" అని సీతప్ప వంటింటి కప్పుకేసి చూసి కళ్ళు భక్తిగా మూశాడు.

* * *

సీతప్పా, రావమ్మా భోజనాలు ముగించిన కాస్సేపటికి సినిమానుంచి సత్యమూ, సీతారత్నమూ వచ్చారు. వాళ్ళు వచ్చినదాకా భార్యాభర్తలు రామకోటి గురించే మాట్లాడుకున్నారు.

"ఇది తప్పక నెత్తి కొడుతుంది. ఇంతపని జరిగాక వట్టినే పోదు. చూస్తూండు! ఎన్నడూలేంది ఈకొంపలో కొద్దికాలంగా దేవుడుకే విఘాతం ఆరంభ మయింది. అంతకంతకీ పెద్ద ఘోరాలు జరిగిపోతున్నాయి. ఇదిలా ఎక్కడికి దారితీస్తుందో ఏమిటోననటానని నాకు చెడ్డ బెంగగాఉంది. ఆ శ్రీరామచంద్ర మూర్తివారిదయవల్ల ఈ ఘోరాపరాధం

ఎక్కడోక్కడ నిలిచిపోతే బావుణ్ణు!" అన్నాడుసీతప్ప.

"అదివచ్చాక, ఎందుకిలా చేశావన టాని మాటవరస కడగనా?" అన్నది రావమ్మ.

"నువ్వూరుకో, నీ కెందుకొచ్చిన బెడద? నా రామకోటి కాయితాలు దాచే స్తే సరిపాయె!" అన్నాడు సీతప్ప.

"మరేంలేదు. దాని ఉద్దేశాలేవిటో తెలుసు కుందావనీ!"

"చిన్నపిల్ల కాదుటే? అ భ వూ, శుభవూ తెలీదుమరి. అయ్యో, ఇది రామకోటి గాబోలు, మావగారు దీన్ని ఎన్నేళ్ళుగా, ఎంత దీక్షతోటినున్నూ, ఎంత శ్రమపడి రాస్తున్నారోనని దానికి గ్రహింపేఉంటే ఆ కాగితాలు పట్టుకెళ్ళి నెయ్యి కరగబెట్టేసునా? ఒక్కనాటికి జరగదు. జరగటానికి వీల్లేదంటే! అసలు ఆ కాగితాలంటడానికే గుండె ధైర్యం చాలదు! అక్షరాలన్నీ తాచుపావుల్లా కని పించేసి భయవేస్తుందనుకో!'' అన్నాడు సీతప్ప భయం అభినయిస్తూ...

సినిమానుంచి వచ్చినజంట యేకంగా గదిలోవెళ్ళి తలుపువేసుకున్నారు. గది లోపల్నుంచి ఇద్దరూ ఏదో చెప్పుకుని వికవికలాట్టం వినపడింది.

రావమ్మ భర్త చెవిలో రహస్యంగా, ''అది బట్టలు మార్చుకునేప్పుడు వాడూ అక్కడే ఉంటాడేవిటీ?'' అన్నది.




"పెళ్లాడతా నంటారా? ముందు మీరు శాస్త్రిగారా? శర్మగారా? మూర్తిగారా? ఎవరయిందీ పూర్తి వివరాలు తెలియందే నేనే సంగతీ చెప్పలేను."

---

ఏదో పోనిస్తూ అన్నట్టు సీతప్ప సౌజ్ఞ చేశాడు.

సీతారత్నం వంటింటి కేసి వెళ్ళి పోగానే రావమ్మ లేచివెళ్ళి గదిలోనే ఉన్న తనకొడుకు దగ్గరకు వెళ్ళింది.

''వెర్రి బాగుల్ది! 'నీ పెళ్లాం చీరె కట్టుకునేప్పుడు అవతలకెళ్ళిపోరాదురా?' అని అడిగెయ్యదుగద?'' అని సీతప్ప భయపడ్డాడు.

మరి కాస్సేపటికి తల్లీ కొడుకులు బయటి కొచ్చారు. సత్యం వంటింట్లో కెళ్లాడు, రావమ్మ దొడ్లో కెళ్ళింది.

ఆ తరవాత నిమిషమే అయిందో, రెండు నిమిషాలు అయిందో సీతప్ప గమనించలేదు — పెద్ద పెట్టున కోడలు అరవటం ఆయనకు వినిపించింది.

"ఛీ! ఛీ! ఛీ! జంతువులు; అడివి మృగాలు! వీళ్ళకన్న కుక్కలూ, పందులూ లక్షరెట్లు నయం!"

"ఏవిట్రా? ఏవిట్రా?" అంటూ సీతప్ప లేచి వంటింట్లోకి పరిగెత్తి, "నువ్వేవీ తొందర పడకమ్మాయి?...ఏం జరిగిందిరా, అబ్బీ! ఏవన్నా అన్నావేమిటి?" అని శాంతినెలకొల్పి యత్నించాడు. కాని మరుక్షణమే కోడలి అవతారంచూసేసరికి ఆయనికి గుండె జారిపోయింది. తెనాల్లో లెక్కలమేష్టరు చేసిన విజయదశమికి భేతాళ బొమ్మలొచ్చాయి చూడూ, అలాఉంది కోడలు. కళ్ళు రెండింతలయాయి, ముక్కులూ పెద్దవయాయి— అమ్మ శక్తిలాగుంది!

"రామకోటిట, రామకోటి! ఈ నూతిలోకప్పలకి రామకోటొకటీ! చిత్తు కాగితాలేనా లేని దరిద్రపుకొంప! రామ కోటిపెట్టి యాకంగా వంటచేసేస్తా! నీళ్ళు కాచేస్తా; ఎవరన్నా అడ్డొస్తే నడ్డి విరగదంతా!" అంటూ సీతారత్నం ఆవేశంతో అరిచేస్తోంది.

ఎప్పుడొచ్చిందో రావమ్మ సీతప్ప పక్కనే బెదురుగా నిలబడి ఉంది.

"పూనకనే! కోడలికి వెంకటేశ్వర స్వామివారు పూనారు!...స్వామీ. తండ్రీ! మా తప్పులన్నీ మన్నించు. నాయనా! మావల్ల జరిగిన అపచారాలేవిటో చెబితే సరిదిద్దుకుంటాం! చెబితే గదా తెలిసేదీ? ఎంతైనా మానవ మాత్రులమే నాయిరి!...దణ్ణంపెట్టవే! స్వామి కాళ్ళమీదపడి అపరాధం అనరా, సత్యం?" అంటూ సీతప్ప, కల్లుతాగి నిప్పుతొక్కిన కోతిలాగా ప్రవర్తించ సాగాడు.

రావమ్మ గబగబా ఒకపళ్ళెంలో నిప్పులు వేసుకుని గుగ్గిలం ధూపంవేసి సీతారత్నం చుట్టూరా తిప్పింది.

సీతారత్నంలో కలిగినమార్పు వర్ణనాతీతం. ఆమె మొదట కళ్ళు మరింత పెద్దవిచెయ్య యత్నించింది. ఆ తరవాత ఒక పెద్ద వెర్రికేకపెట్టి నవ్వుతూ మడత బడిపోయి కూలి పోయింది.

"పూనకం దిగిపోతూంది; స్వామి వారు అనుగ్రహించారు? చెప్పేతీరుగా చెబితే దేవుళ్ళయినా వింటారు... అమ్మాయ్, ఇప్పుడెలా ఉందమ్మా?" అని సీతప్ప వంగి కోడల్ని మృదువుగా అడిగాడు.

కాని సీతారత్నం పలకలేదు. ఆమెకు నవ్వు జాస్తిఅయి ప్రాణం కడబట్టినట్టయింది. సత్యం మొహాన ఇన్నినీళ్ళు చల్లినాక ఆమె నీరసంగాలేచి, మొగుడి సహాయంతో గదిలోకి వెళ్ళిపోయింది.

ఆ తరవాత కాస్సేపటికి సత్యం ఇవతలకొచ్చి, "మేం రేపొద్దున్న ట్రంకుబండిలో బయలుదేరి వెళ్ళిపోతున్నాం!" అని చెప్పాడు. ★